# ఆద్యంతం భక్తిభావంతోనే....

## శ్రీవారిసేవలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు





తిరుమల, సెప్టెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి: ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు ఆద్యంతం గురువారం ఉదయం భక్తిభావంతో ఆలయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. గురువారం ఉదయం రెండవసారి వీరివురూ కలసి ఆలయం వద్దకు రాగానే టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు స్వాగతం పలికి దర్శనానంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.


# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




### చిన్నశేష వాహనంపై విహరించిన

# వేణుమాధవుడు



తిరుమల, సెప్టెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి: ఒకచేతిలో బంగారు పిల్లనగ్రోవి, మరోచేతిలో వెన్నగిన్నె తలపై నెమలిఫించం ధరించిన మలయప్పస్వామి శ్రీకృష్ణుడి అలంకారంలో భక్తులకు అభయమిచ్చాడు. సాలకట్ల బ్రహ్మోత్సవాలలో రెండవరోజు గురువారం ఉదయం మలయప్పస్వామి ఐదుతలల చిన్నశేషునిపై భక్తులను కటాక్షించాడు. భగవద్గీతలో స్వామి "అనంతశ్చాస్మి నాగానాం, సర్పాణా మస్మివాసుకి:"నాగజాతిలో అనంతుడివి, సర్పజాతిలో వాసుకివి"అనే పేర్కొన్నాడు. పెద్దశేషవాహనం ఆదిశేషుడుగా, చిన్నశేషవాహనం "వాసుకి"గా భావిస్తారు. ఎల్లప్పుడూ శేషునిమీద శయనించే స్వామి మళ్లీ ప్రీతితో రెండవసారి శేషవాహనంపై దర్శనమిచ్చారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఉపరాష్ట్రపతి రాదాకృష్ణన్ దంపతులు, సిఎం చంద్రబాబునాయుడు, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ ,అర్చకులు పాల్గొన్నారు.

# వీణాపాణిగా మలయప్పస్వామి



## సరస్వతీదేవిగా హంసవాహనంపై శ్రీనివాసుడు







తిరుమల, సెప్టెంబర్25 ప్రభాతవార్తప్రతినిధి: చేతిలో వీణ, అలంకారం సరస్వతీదేవి రూపంలో శేషాచలదీశుడు మలయప్పస్వామి హంసవాహనంపై అభయ మిచ్చాడు. సాలకట్ల బ్రహ్మోత్సవాలలో గురువారం రాత్రి మలయప్పస్వామి వీణాపాణిగా ఊరేగారు. హంస అనే పదానికి అనేక అర్థాలున్నాయి. శ్రీనివాసుడు హంసవాహనంపై ఊరేగడం ఆనందదాయకం. మానససరోవరంలో హంసలు విహరిస్తాయి. పరమాత్మ యోగిపుంగవుల మనస్సరస్సులలో విహరిస్తారు. హంస స్వరూపుడైన శ్రీనివాసుడు సరస్వతీమాతగా కనువిందుచేశాడు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్, బోర్డుసభ్యులు, సివిఎస్‌ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిపిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, విఎస్‌ఓలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వైద్యుడు.. కుమార్తె మృతి





## - చిలకలూరిపేటలో ఘటన..మృతులు తిరుపతివాసులు !!
## - భార్య..మరో ముగ్గురు పిల్లలకు గాయాలు !!

తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త గుంటూరు జిల్లా చిలకలూరిపేట రూరల్ మండలం తాతపూడి బైపాస్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుపతికి చెందిన వైద్యుడు, ఆయన కుమార్తె మృతి చెందారు. వైద్యుడి భార్య, ముగ్గురు పిల్లలు ఆస్పత్రి పాల య్యారు. దీంతో తిరుపతి నగరంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈసంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. తిరుపతి నగరంలో డా॥ వెంకట కిషోర్ (42) జనరల్ సర్జ న్‌గా ఉన్నారు. ఈయన తన భార్య మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ వైద్య రాలు డా॥ తంగిళ్ల సంధ్య (38), కుమార్తె అశ్విత (7) మరో వైద్యురాలు డా॥ శ్వేత (35), మరో ముగ్గురు పిల్లలతో కలసి తమ సొంత వా హనంలో తిరుపతి నుంచి గుంటూరుకు బయలుదేరారు. కారును డా॥ వెంకట కిషోర్ స్వయంగా నడిపారు. మార్గమధ్యంలో అతివేగంగా వెళ్లి తాతపూడి బైపాస్ రోడ్డు వద్ద డివైడర్‌ను కారుతో వేగంగా ఢీకొన్నారు. దీంతో కారు పూర్తిగా ధ్వంసం కాగా డా॥ వెంకట కిషోర్ సంఘటనా స్థలి లోనే మృతి చెందారు. తీవ్రంగా గాయపడ్డ కుమార్తె అశ్వితను హుటా హుటిన గుంటూరు నగరంలోని రమేష్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తర లించగా చిన్నారి అశ్విత సైతం చికిత్స పొందుతూ మృతి చెందింది. డా॥ తంగిళ్ల సంధ్య, మరో ముగ్గురు పిల్లలు చిలకలూరిపేట కందిమల్ల ఆస్ప త్రిలో చికిత్స పొందుతున్నారు. రోడ్డు ప్రమాదంలో డాక్టర్, ఆయన కు మార్తె మృతి చె ందడంతో వారి

## శ్రీకంభాదేవి అలంకారంలో మరగదాంబిగా



కాణిపాకం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు గురువారం మరగదాంభిగా అమ్మవారు శ్రీకంభాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈమేరకు శ్రీమణికంఠేశ్వ రాలయంలో ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారి ఉత్సవమూర్తులకు శ్రీకంభాదేవిగా అలంకరిం చి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే సాయంత్రం సామూ హిక కుంకుమార్చన నిర హించారు. అమ్మవారిని ప్రత్యేక పల్లకిపై వుంచి గ్రామోత్సవం నిర్వహించారు. ఈఓ కె.పెంచల కిషోర్, ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు వాసు. కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు, ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీచెంగాళమ్మకు అష్టకాళి అలంకారం



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవ రాత్రులలో భాగంగా అమ్మణ్ణి గురువారం అష్టకాళి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. అలంకారానికి ఉభయకర్తలుగా హైదరాబాద్‌కు చెందిన మద్దాలి శరణ్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీప్రియారెడ్డిలు వ్యవహరించారు. దేవస్థానం యాగ మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛరణలతో నిర్వహించిన చండీ యాగానికి మాదరపాక జగన్మోహన్, గౌరీ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఎ అమ్మణ్ణికి సారెలు సమర్పించే కార్యక్రమంలో భాగంగా కోళ్లమిట్ట, రాఘవయ్యపేట, రాజీవ్‌నగర్, ఇసుకమిట్ట, రైల్వేగేటు, హనుమాన్‌వీధి ప్రాంతాల నుంచి అమ్మణ్ణికి వైభవంగా సారెను సమర్పించారు. అలాగే శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానంలో పార్వతీదేవికి శ్రీగాయత్రి దేవి అలంకారాన్ని చేశారు. అలంకారానికి ఉభయకర్తలుగా అర్వభూమి తుల సీరెడ్డి, దివ్య దంపతులు వ్యవహరించారు. చెంగాళమ్మ దేవస్థానంలో దేవస్థాన సహాయ కమిషనర్ బి.ప్రసన్నలక్ష్మి, శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానంలో దేవస్థానం ఛైర్మన్ తాటిపర్తి ఆదినారాయణరెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి.

### గజ వాహనంపై విహరించిన

# శ్రీమూలస్థాన ఎల్లమ్మ





చంద్రగిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారు గురువారం గజ వాహనంపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి దేవీ నవరాత్రి మహోత్సవాలు దేవాదాయ ధర్మాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ఛైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి పాలక మండలి, ఈఓ మమత పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రాత్రి అమ్మవారిని ఆలయ పూజారి సూరిస్వామి వివిధ రకాల పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించగా గజలక్ష్మి అలంకరణలో గజవాహనంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు.

### "గజవాహనం వితరణ" వాహనాన్ని మోసిన ఎంఎల్‌ఏ పులివర్తి దంపతులు

శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని చంద్రగిరి పాతపేటకు చెందిన దివంగత జి.ఆర్.రాజగోపాల్, జి.ఆర్.కుప్పమ్మల జ్ఞాపకార్థం వారి వారసులు జి.ఆర్.విజయ రాఘవులు, బేబిరాణి, జి.ఆర్.చక్రపాణి,సత్యనారాయణన్, హేమావతి ఆధ్వర్యంలో వెండితో తయారు చేయించిన (సుమారు కోటి రూపాయలు విలువైన) గజవాహనాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి టవర్ క్లాక్ బుధవారం ఉదయం వద్ద గల శ్రీవినాయకస్వామి వారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎంఎల్‌ఏ పులివర్తి నాని, పులివర్తి సుధారెడ్డి దంపతులు భారీ ఊరేగింపుగా గజవాహనాన్ని మోసుకుంటూ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ పులివర్తి దంపతులకు, వాహన దాతలకు ఆలయ ఛైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఈఓ మమత ఘనస్వాగతం పలికి అమ్మవారి దర్శన సౌకర్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఘనంగా వీడ్కోలు



రేణిగుంట, సెప్టెంబరు25 ప్రభాతవార్త భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ కు రేణిగుంట విమానాశ్రయంలో గురువారం ఘనంగా వీడ్కోలు లభించింది. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని దర్శనానంతరం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకుని రోడ్డు మార్గంలో కట్టుదిట్టమైన కాన్వాయ్ తో రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్రయం నుండి భారత వాయిసేన విమానంలో బయలుదేరి వెళ్లారు. ఆయనకు విమానాశ్రయం నందు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎండోమెంట్ ఎక్స్ అఫ్సియో రెవెన్యూ కార్యదర్శి హరి జవహర్ లాల్, డి ఐ జి హిమోషి బాజ్పాయ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ భూమి నాథన్, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, వీడ్కోలు పలుకగా రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర, రూరల్ సీఐ మంజునాథరెడ్డి, ఏర్పేడు సీఐ శ్రీకాంత్ రెడ్డి తదితరులు తమ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.

## కడ పి.డి.చే సెంట్రల్ పార్క్..ఆర్టీసీ కాంప్లెక్స్ పరిశీలన



కుప్పం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త కుప్పం పట్టణంలో బస్టాండు వద్ద గల సెంట్రల్ పార్ క్ (జమీ ందారు పార్కు), ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్‌లను గురువారం సాయంత్రం కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ అధికారులు, స్థానిక నేతలతో కలసి పరిశీలించారు. కుప్పం సెంట్రల్ పార్క్‌ను పది కోట్లతో ఆధునీకరించనున్న నేపథ్యంలో పార్కు పరిసర ప్రాంతాలు పరిశీలించారు. అలాగే చాలా వరకు గదులు వృధాగా ఉన్న ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్‌ను సైతం పరిశీలించారు. త్వరలోనే ఆర్టీసీ నూతన బస్‌స్టేషన్‌ను సైతం నిర్మించనున్నారు. అనంతరం బస్టాండ్ ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో కమీషనర్ శ్రీనివాసరావు, కడ సభ్యుడు రాజ్‌కుమార్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్ కుమార్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం,కౌన్సిలర్ జిమ్‌దాము, మాజీ ఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, మాజీ గంగమ్మ గుడి ఛైర్మన్ ఆర్‌ఆర్ రవి పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అలంకారంలో ముత్యాలమ్మ తల్లి



చిల్లకూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తూర్పు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగు తున్నాయి, నాయి నాలుగవ రోజు ఉదయం గణపతి పూజ చండీ పారాయణం నవగ్రహ మండపారాధన నిర్వహించారు. సాయంత్రం సహస్రనామార్చన అనం తమోహిని దేవి అలంకారంలో ముత్యాలమ నెమలి వాహనంపై కొలువదిరి భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయ దాతలుగా చెన్నై పట్టణాల చెందిన పోలాన్ని తిలక్ కుమార్ వ్యవహరించారు. అదేవిధంగా కలవకుండా గ్రామంలో కొండపై వెలిసి ఉన్న శ్రీ లక్ష్మి నరసిం హస్వామి ఆలయంలో ఆదిలక్ష్మి అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం సాముఖిగా కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం ధైర్య లక్ష్మి అలంకారంలో ఆదిలక్ష్మి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఛైర్మన్ కందల అర్చన, ఈవోలు కెనవీన్‌కుమార్, రవి కృష్ణఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నరు.

## అన్నపూర్ణ దేవి అలంకరణలో తాతయ్య గుంట గంగమ్మ



తిరుపతి రవాణా, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త తిరుపతి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారము ఉదయం అభిషేకము, హోమము, కుంకుమార్చన జరిగింది. తదుపరి రాత్రి ఊంజలిసేవ నందు అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం, ఆనందం

## - కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం, ఆనందం సిద్ధిస్తుందని, ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతపై బాధ్యత కలిగి వుండాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. చిత్తూరు గంగినేనిచెరువు ఆవరణలో గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్ మేయర్ అముద, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్‌లతో కలసి స్వచ్ఛతాహీ సేవా-2025లో భాగంగా ఏక్ దిన్..ఏక్ గంట..ఏక్‌సాత్ స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 10 రోజుల పాటు శ్రమదానం నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పరిసరాల పరిశుభ్రంగా వున్నప్పుడే ఆరోగ్యంగా వుండగలమని, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో 2 వేలకు పైగా పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, వారు ఉదయం 4.30 గంటల నుండి 10 గంటల వరకు పని చేస్తారన్నారు. చిత్తూరు నగర పరిధిలో 1.75 లక్షల ప్రజానీకం వుందని వీరు ప్రతినెలా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కాలనీలు, వీధుల్లో మొక్కలు నాటి పెంచి పోషించాలని పిలుపునిచ్చారు. మేయర్ అముద మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య కార్మికులకు పనిభారం పెరిగిపోయిందని,



ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా చెత్తబుట్టల్లో పడవేయాలని ఆమె పిలుపునిచ్చారు. కమీషనర్ నరసింహప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మాస్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞ చేయించారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్



తిరుచానూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త తిరుచానూరు పద్మావతి అమ్మవారిని భారత దేశ ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. వీరిని ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతంతో ఘ నంగా స్వాగతించి దర్శన భాగ్యాన్ని కల్పించారు. అనంతరం ధ్వజస్తంభానికి నమస్కరించి అమ్మవారిని దర్శించుకు న్నారు. తర్వాత ఆశీర్వాదం వద్ద టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు జెఈఓ వీరబ్ర హ్మం ఉపరాష్ట్ర పతికి తీర్థప్రసాదాల అం దజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్య ప్రసాద్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టీటీడీ బోర్డు సభ్యులు దివాకర్ రెడ్డి, రామ్మూర్తి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుచానూరు ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాధ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వారం లోగా ఆర్థిక లావాదేవీల ఆడిటింగ్ రిపోర్ట్ ఇవ్వాలి



**కుప్పం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** డికెపల్లి పరిధిలోని డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీలపై వారం లోగా ఆడిటింగ్ జరిపి నివేదిక అందించాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక మండల కార్యాలయంలో సిఎంఎం మనోహర్‌రెడ్డి, సిఠ శోభ, స్వాతి, పలువురు డ్వాక్రా సంఘాల లీడర్లతో పి.డి. సమావేశమయ్యారు. ఈసందర్భంగా పి.డి. మాట్లాడుతూ సంబంధిత వ్యక్తులకు తొలుత నోటీసులు అ ందించడంతో పాటు తన ప్రొసీడింగ్ ఉత్తర్వులతో అధికారులు పోలీసు శాఖ సహాయం తీసుకుని డ్వాక్రా సంఘాల రిజిస్టర్లు స్వాధీనం చేసుకోవాలన్నారు. అనంతరం ఆయా సంఘాల పరిధిలో జరిగిన ఆర్థిక లావాదేవీల వ్యవహారాలపై పకడ్బందీగా ఆడిటి ంగ్ నిర్వహించాలని ఆదేశించారు. 28 సంఘాలకు సంబం ధించి తొలుత ఆడిటింగ్ జరపాలని ఆదేశించారు. సమావేశంలో ముని స్పల్ టిడిపి అధ్యక్షుడు కాణి పాకం వెంకటేష్,మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, క ్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కో ఇన్‌చార్జ్ తిరుమగళ్, నేతలునబీఉల్లా, కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, షహనాజ్, శారదమ్మ పాల్గొన్నారు.

## ఆరోగ్యకర మహిళలతో కుటుంబాలు శక్తివంతం



**కుప్పం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** ఆరోగ్యకరమైన మహిళలతో వారి కుటుంబాలు మరి ంత శక్తివంతంగా ఉంటాయని డిప్యూటీ డిఎంహెచ్ఓ గంగాదేవి పేర్కొన్నారు. గురువారం స్థానిక కమతమూరు పిహెచ్‌సి వద్ద స్వస్త్ నారీ..స్వశక్త్ పరివార్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల స ంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే పిల్లలకు సంబంధించిన టీకాలు, సంరక్షణపై వివరించారు. ఈసందర్భంగా మహిళలకు ఉచితంగా బిపి, షుగర్, థైరాయిడ్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి డా॥ సుభాష్ రాజా, మెడికల్ ఆఫీసర్లు దీప్‌కుమార్, సాయిహిమంత్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, కౌన్సిలర్ సోమశేఖర్, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, నేతలు ఆర్ఆర్ రవి, నాను, కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ద్రవిడ వర్సిటీతో సిద్ధ రీసెర్చ్ సెంటర్ ఎంఒయు



**కుప్పం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** ద్రవిడ విశ్వవిద్యాలయంతో సె ంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ సిద్ధ మౌఖిక ఒప్పందం కుదుర్చుకుంది. సిద్ధ రీసెర్చ్ సె ంటర్ డైరెక్టర్ జనరల్ డా॥ ముత్తు కుమార్, ద్రవిడ వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్ కుమార్, అకడమిక్ డీన్ ఆచార్య శ్యామల ఈసందర్భంగా ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ద్రవిడ స ంస్కృతిలో విశిష్ట ప్రాచీన వైద్య సంప్రదాయమైన సిద్ధవైద్యంలో విస్తృత పరిశోధనల నిమిత్తం పరిశోధన కే ంద్రం ఏర్పాటుతో పాటు జాతీయ, అంతర్జాతీయ సదస్సులు నిర్వహించడంతో పాటు ప్రాజెక్టులు చేపట్టి ప్రసారాంగ ద్వారా పుస్తకాలు ప్రచురించాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు శ్రీనివాసకుమార్, ఎంఎన్ వెంకటేష, రాజేంద్ర కుమార్, సెల్వరాజ్, విల్సన్, శ్యామ్‌రాజు పాల్గొన్నారు.

## ఘనంగా దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి



**కుప్పం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** మానవతావాద సిద్ధాంతకర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతిని కుప్పం బిజెపి ఇన్‌చార్జ్, రెస్కో డైరెక్టర్ తులసినాథ్ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దీనదయాళ్ చిత్రపటానికి ఆయన పూజలు నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన చేసిన సేవలను తులసినాథ్ కొనియాడారు. మండల బిజెపి అధ్యక్షుడు, ఎఎంసి డైరెక్టర్ వడివేలు, స్థానిక యువత పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చండి సారూ !!



**కుప్పం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** మండలంలోని మల్లానూరు పంచాయతీ పొన్నాంగూరు గ్రామంలో రోడ్లపై ఏర్పడ్డ గుంతలను పూడ్చాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, బిజెపి కార్యకర్త వసంత్ కుమార్ కోరారు. గత కొన్నేళ్లుగా రోడ్డులో గుంతలు ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై ఏర్పడ్డ గు ంతలు పూడ్చాలని పేర్కొన్నారు.

## రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలి

**గుడుపల్లె, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** గ్రామ స్థాయిలో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌పిఒ)లను విస్తృతంగా ఏర్పాటుచేసి రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని కుప్పం ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు పేర్కొన్నారు. గురువారం గుడుపల్లెలో జరిగిన ఎంఎస్‌ల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగి ంచారు. గ్రామానికి ఒక ఎఫ్‌పిఒ సంఘాన్ని ఏర్పాటుచేయాలని సూచించారు. ఇదివరకే ఏర్పాటైన రైతు సంఘాలకు సంబంధించి వాటిని రైతులు సక్రమంగా నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా రైతులు కూడా మరింత ముందుకు వచ్చి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు సుబ్బు, ఎఎంసి డైరెక్టర్ ఉదయ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ బాలాజీ, ఎపిఎం గ్రీటా, వెలుగు సిసిలు, ఫార్మా మిత్ర, మహిళలు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబును కలసిన శాంతిపురం నేతలు

– వివాహ ఆహ్వానపత్రిక అ ందజేత!!



**శాంతిపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడును శాంతిపురం మండల టిడిపి అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ నాయుడు, స్థానిక నేతలు పలువురు కలిశారు. ఈసందర్భంగా ఉదయ్‌కుమార్ కుప్పం మాజీ ఎమ్మెల్యే దివంగత రంగస్వామినాయుడు మనవడు అయిన కౌశిక్ వివాహ ఆహ్వానపత్రికను సిఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్‌లకు అందజేసి వివాహానికి ఆహ్వానించారు. అక్టోబర్2న బెంగళూరులో జరిగే వివాహానికి తప్పక హాజరు కావాలని కోరడంతో సిఎం వస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నేతలు మణి, చంద్ర, ఆంజనేయరెడ్డి,గిరి, లోకేష్ పాల్గొన్నారు.

## గూళిపల్లిలో విద్యుత్ సమస్య పరిష్కారం



**రామకుప్పం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** మండలంలోని ఉన్సిగానిపల్లి పంచాయతీ గూళిపల్లి గ్రామంలో కూటమి నేతల చొరవతో విద్యుత్ సమస్య పరిష్కారమైంది. నూతనంగా 100కెవి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభించారు. గ్రామస్తులు అధికారులు, నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు మునస్వామి, రామూర్తి, శ్రీనివాసులురెడ్డి, జయశంకర్, కృష్ణారెడ్డి, మహేంద్ర నాయుడు, శంకరాచలం, గోపి, కేశవనాయుడు, సంపంగిరెడ్డి,ఆ ంజనేయులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం కోసమే స్వస్త్ నారీ : డిపిఓ



**వి.కోట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** మహిళల ఆరోగ్యం కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్త్ నార కార్యక్రమం చేపట్టాయని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రావు పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల కార్యాలయంలో కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వస్త్ నారీ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో జయప్రదం చేయాలని సూచించారు. మహిళలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడంతో పాటు వారి కుటుంబాలు బలోపేతం చేసేందుకే ఈకార్యక్రమం అన్నారు. అనంతరం పట్ట ణంలో ర్యాలీ నిర్వహించారు. కార్య క్రమంలో వేర్ హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ ఎఎం రంగనాథ్, ఎంపిడిఓ వెంకటేశ్వరరావు, డిపిఆర్‌సి కోఆర్డినేటర్ హరిప్రసాద్‌రెడ్డి, ఇఓ నరేష్, పిఎసిఎస్ ఛైర్మన్ నారాయణస్వామి, నేతలు సుబ్బన్న, ధీరజ్, శబరీష్ పాల్గొన్నారు.

## స్త్రీ ఆరోగ్యం కాపాడితే తరాల భవిష్యత్తు కాపాడినట్టే



**కల్లూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త** యల్లంకివారిపల్లి పిహెచ్‌సి పరిధిలో గ్రామంలో మహిళల ఆరోగ్య సురక్షిత భవిష్యత్తు కోసం స్వాస్త్ నారి – సశక్త్ పరివార్ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామంలోని మహిళలకు వైద్యులు, ఆరోగ్య అధికారులు, గ్రామ కమిటీ సభ్యులు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యవంతమైన మహిళల ద్వారానే కుటుంబం సమాజం బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మధుమేహం, రక్తపోటు, రక్తహీనత, క్యాన్సర్, సీకల్ సెల్ పరీక్షలు, క్షయ వ్యాధి నిర్మూలన, చైల్డ్ ఇమ్యునైజేషన్, కుటుంబ నియంత్రణ పద్ధతులు, పిఎంజేయ్ సర్వీసెస్ మొదలగు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా, గర్భిణీ స్త్రీలు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య సలహాలు అందించారు. ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. రక్తదానం కార్యక్రమంలో కూడా కొందరు యువకులు ముందుకు వచ్చి స్ఫూర్తిదాయక ఉదాహరణ చూపించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు గోపీ నాయకుడు, దేవేంద్ర, జయచంద్ర, సురేంద్ర, బాలాజీ, పంచాయతి కార్యదర్శి దినేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య అధికారులు, వైద్య సిబ్బంది డా.పి.యల్లయ్య,డా.వి.రమ్యశ్రీ, డా.పుష్పలతగైనకాలజిస్ట్,డా.అజిత, జి.రామచంద్రయ్య, వై. సారదమ్మ,ఎస్.విజయ,ఎం.విమల పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన మహిళతోనే శక్తివంతమైన కుటుంబం



**యామదరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** ఆరోగ్యవంతమైన మహిళతోనే శక్తివంతమైన కుటుంబం ఏర్పడు తుందని తహసిల్దారు పార్థసారధి పేర్కొన్నారు. యాదమరి పిహెచ్‌సి ఆవరణలో గురువారం స్వస్థ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. పిహెచ్‌సి డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసిల్దారు మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం దృష్టిలో వుంచుకుని ఈ కార్యక్ర మం ప్రారంభమైందన్నారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా వుండా లన్నారు. ఎంపిడిఓ వీరేంద్ర మాట్లాడుతూ ఆరోగ్య సమాజ ఆవిష్కరణ కోసం ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకుడు భాస్కర్‌నాయుడు, పిహెచ్‌సి కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసమూర్తి, హెల్త్ సూపర్‌వైజర్లు లక్ష్మీపతి, సెల్వరాణి, హెల్త్ అసిస్టెంట్ సురేంద్రరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసిస్టుల దినోత్సవ ర్యాలీ



**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవం పురస్కరించుకుని గురువారం మురకంబట్టు ఆర్వీఎస్ నగర్‌లోని శ్రీవెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అలానమస్ ఆధ్వర్యంలో ఫార్మసిస్ట్ విద్యార్థులు చిత్తూరులో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కళాశాల వైస్ ఛైర్మన్ రావూరి శ్రీనివాస్, ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోతీశ్వరీల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఫార్మసిస్టు విద్యార్థులు మాట్లాడుతూ సమాజంలో ఫార్మసిస్టుల ఆవశ్యకతను వివరించారు. ఫార్మసిస్టు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం

**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** రోగుల ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టులు కీలక పాత్ర పోషిస్తారని అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వినోద్‌భట్ పేర్కొన్నారు. అపోలో యూనివర్సిటీలో గురువారం అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ డాక్టర్ వినోద్‌భట్ హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాన్యూటికల్ సైన్సెస్(ఎఐపిఎస్) డీన్ ప్రొఫెసర్ కె.భాస్కర్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పోతరాజు, డీన్లు డాక్టర్ రామయ్య ఇటుమల్ల, డాక్టర్ జగదీషన్, ఎఐఎంఎస్ఆర్ ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ సచ్చితానంద ఆడిగ, ఫోరెన్సిక్ మెడిసన్ విభాగాధిపతి ప్రొఫెసర్ శ్రీనివాసులురెడ్డి, అలయిడ్ హెల్త్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ సుచరిత పి., అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజశేఖర్, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన వీధి విక్రయదారులకు రుణాలు

– మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్

**చిత్తూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** అర్హులైన, గుర్తింపు పొందిన వీధి విక్రయదారులకు సంబంధిత బ్యాంకులు రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ పిఎం స్వానిధి–2.0 లోక్ కళ్యాణ్ మేళాపై బ్యాంకు అధికారులు, మెప్మా అర్పీలు, సిఒలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. కమీషనర్ మాట్లాడుతూ వీధి విక్రయదారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పిఎం స్వానిధి 2.0 కార్యక్రమంను లోక్ కళ్యాణ్ మేళా ద్వారా క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్ళాలన్నారు. అర్హత వున్న వీధి విక్రయదారులందరికీ బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో మెప్మా పిడి రవీంద్ర, అసిస్టెంట్ కమీషనర్ ఎ.ప్రసాద్, మెప్మా డిసిఎంయు రవి, సిఎంఎం గణేష్, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ జయంతి



**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** పూర్వ జనసంఘ్ నేత, బిజెపి సిద్ధాంతకర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 109వ జయంతి కార్యక్రమంను గుడిపాల పిహెచ్‌సిలో గురువారం సీనియర్ బిజెపి నాయకులు చిట్టిబాబు కొల్లా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారులు, సిబ్బంది స్వచ్ఛతా హీ సేవా ర్యాలీని చేపట్టి పండిట్ దీనదయాళ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సోమనాథ్‌గౌడ్, గోపి, చంద్రం, ఏలుమలై, నందిమాధవ, శేఖర్, మురారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవం ర్యాలీ



**చిత్తూరు రూరల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** చిత్తూరు మురకంబట్టు ఆర్‌విఎస్ నగర్ లోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మసీ (అటానమస్) ఆధ్వర్యంలో గురువారం చిత్తూరు నగరంలో అంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవం ర్యాలీ ఘనంగా నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ రావూరి వెంకటస్వామి, వైస్ ఛైర్మన్ రావూరి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతిశ్వరిల ఆధ్వర్యంలో చిత్తూరు నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మసిస్టుల ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ఆది, చిత్తూరు వన్‌టౌన్ సీఐ మహేశ్వర్, ట్రాఫిక్ ఏఎస్సై లోకనాథం, కళాశాల అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయత్రి దేవి అలంకారంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు

**కల్లూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త** పులిచెర్ల మండలం కల్లూరు శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరవన్న రాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు ఆలయంలో అమ్మవారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఉభయ దారులుగా కల్లూరుకు చెందిన మువ్వల చంద్రశేఖర్ దంపతులు, కొత్తకోటకు చెందిన నర్సింహులు దంపతులు, నాగరాజు శెట్టి దంపతులు, మాచారం చిరంజీవి దంపతులు వ్యవహరించారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## సకాలంలో వైద్య నిపుణుల సలహాలు తీసుకోవాలి



**సదం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** మహిళలు సకాలంలో వైద్య నిపుణుల సలహాలు తీసుకోవాలని ఎంపీడీవో రాధా రాణి అన్నారు. గురువారం బూర గ మంద పంచాయతీ కార్యాలయంలో జరుతున్న స్వ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబం లో మహిళా ఆరోగ్య గా ఉంటేనే కుటుంబం,సమాజం ఆరోగ్య గా ఉంటుంది అన్నారు,ఈ సందర్భంగా ఆమె పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహారం ప్రతి గర్భవతి తీసుకొని ఆరోగ్య కరమైన బిడ్డకు జన్మ ఇవ్వాలని,సకాలములో వైద్య నిపుణులు సలహాలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ చరణ్, సిడిపిఓ వాణి శ్రీదేవి, సూపర్వైజర్ మల్లీశ్వరి, పర్యవేక్షణ సిబ్బంది నీలకంఠ, జానకి, శిఖామణి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ మనీషా, రషీద్,దీప,శ్రీవాణి, ఆరోగ్య కార్యకర్తలు హిమబిందు, భువనేశ్వరి, కల్యాణి ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నపూర్ణ దేవి అలంకరణలో సదుమమ్మ

**సదుం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం జాంద్రపేటలోని శ్రీశ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని, వారణాసి వీధిలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారిని, బురగమంద పంచాయతీ పచార్మాకులపల్లిలోని శ్రీ శ్రీ గంగాపురం అమ్మవారి ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణ దేవి అలంకరణలో పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా సదుం గ్రామదేవత సదుమమ్మకు సదుం బలిజ సంఘం ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు పూజ సామాగ్రి అందజేశారు. అర్చకులు రఘునాధరావు, హరి,ఆలయ నిర్వాహకులు జక్కల రవి సుబ్రహ్మణ్యం, అప్ప రెడ్డి రెడ్డప్ప రెడ్డి, సహదేవ, రమేష్, మునిరత్నం, నరేష్, రెడ్డి నరసింహులు, హనుమంతు, రామయ్య, సుబ్రహ్మణ్యం, నాగరాజా పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ తవ్వకాలపై చర్యలు తీసుకోండి



**పాలసముద్రం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** పాలసముద్రం మండలం వన దుర్గాపురం పంచాయతీ సమీపంలోని గుట్టలో అక్రమ గ్రావెల్ తమిళనాడుకు తరలింపు నిలిపివేయాలని, మైనింగ్ రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు మాట్లాడుతూ పాలసముద్రం మండలంలో అక్రమంగా క్వారీలను నిర్వహిస్తూ గుట్టలను పూర్తిగా చదును చేస్తూ పర్యావరణానికి నష్టం కలిగిస్తూ, గ్రావెల్‌ను తమిళనాడుకు తరలిస్తూ ప్రభుత్వానికి సక్రమంగా రుసుము కట్టకుండా అధికారుల కన్నుగప్పి వాహనంలో తరలిస్తున్న బరువుకి వారు వేస్తున్న బిల్లు బరువుకి పొంతన లేకుండా అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తున్నారు. లక్షలాది రూపాయలు ప్రభుత్వానికి గండి కొడుతున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి చంద్ర, కె.విజయ గౌరీ, కే.రమాదేవి,జిల్లా కౌన్సిల్ సభ్యులు యస్. జయకుమారి, ఎం.విజయకుమార్, పి. రఘు, హెచ్ బాలాజీరావు,వి.కోమల,ఎస్.దేవయాని,ఎస్ అహ్మద్ ఖాన్,ఏలుమలై, ఏసు మొదలగువారు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా పూజలు



**శాంతిపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** స్థానిక ఆరిముత్తనపల్లి గ్రామంలో వెలసిన శ్రీ పెద్దపులి గంగమ్మ ఆలయంలో మహిళలు గురువారం దసరా పూజలను ఘనంగా నిర్వహించారు. రోజూఅమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారికి నవరాత్రుల పూజలు జరుపుతున్నట్లు అర్చకులు కాశీనాథ్ శాస్త్రి తెలిపారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఘనంగా పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలు



**చిత్తూరురూరల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ మాజీ అధ్యక్షుడు పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలను భాజపా చిత్తూరు సెంట్రల్ మండల అధ్యక్షుడు షణ్ము గం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు ముందుగా ఆ యన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళుర్పిం చారు. సమాజంలో అట్టడుగున వున్న వ్యక్తికి ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ భావనను రూపొందించిన వ్యక్తి పండిట్ దీనదయాల్ అని కొనియాడారు. విద్యార్థులకు జనరల్ నాలెడ్జీ పుస్తకాలు, మాస్కులను పంపిణీ చేసి, మొక్కలు నాటి రోడ్డుకిరువైపుల వున్న చెత్తను పరిశుభ్రం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యురాలు దుర్గారామక్రిష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరిశ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి గోకుల్‌యాదవ్, జిల్లా కార్యవర్గసభ్యులు సత్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి క్యాడెట్లచే స్వచ్ఛతా హై సేవా



***చిత్తూరురూరల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:*** చిత్తూరుపట్టణం, పివికెయన్ కళాశాల ఎన్‌సిసి క్యాడెట్లచే 35 ఆంధ్ర బెటాలియన్ స్వచ్ఛతా హై సేవా కార్యక్రమంను లెఫ్టినెంట్ కల్నల్ లోకనాధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్లాస్టిక్, పాలిథీన్ వల్ల జీవరాశికి కలిగే అనర్థాల నుంచి బయటపడడమే లక్ష్యంగా ప్రధానమంత్రి పిలుపు మేరకు ఎన్‌సిసి క్యాడెట్లచే స్వచ్ఛతా హై సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఏక్‌దిన్, ఏక్ ఘంటా, ఏక్‌సాత్ నినాదంతో కళాశాల ఆవరణలో ప్లాస్టిక్, పాలిథీన్ కవర్లను తొలగించారు. అలాగే కళాశాల నుంచి 35 ఆంధ్రబెటాలియన్ 1.5 కిలోమీటర్ల మేర ప్రజల్లో అవగాహన, చైతన్యం తీసుకురావడానికి ర్యాలీ నిర్వహించారు. ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ రమేష్, ఆర్మీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చదళ్ళలో సాక్షాత్కరించిన శ్రీ కంచి కామాక్షి



**పుంగనూరుసెప్టెంబర్ 25 ప్రభాతవార్త**జిల్లాలో అత్యంత వైభవంగా జరుగుతున్న చదళ్ల శ్రీ చౌడేశ్వరి దేవి విజయదశమి వేడుకలలో గురువారం అమ్మవారు సాక్షాత్తు శ్రీకంచి కామాక్షి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి ఆలయంలో వేద పారాయణం నవగ్రహ హోమాలు వైభవంగా నిర్వహించిన అనంతరం ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఉషశ్రీ దంపతుల సారధ్యంలో నవ సర్పసూత్ర హోమము నవ సర్ప నామావళి నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. మధ్యాహ్నం ఎన్వీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వందలాది మందిగా మహిళలు తరలివచ్చారు. ఎన్వీఆర్ క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా రెండవ రోజు పలు జట్లు పాల్గొన్నాయి. కాగా వినోద కార్యక్రమాలలో భాగంగా గురువారం సాయంత్రం ఢీ డాన్స్ విన్నర్ జానులిరీ, ఢీఫేం పండు వారి ఆధ్వర్యంలో నాట్య ప్రదర్శనలకు విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టారు. చౌడేశ్వరి దేవి ట్రస్ట్ సభ్యులు మరియు చదల్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భిక్షాందేహీ కృపావలంనబకరీ మాతా అన్నపూర్ణేశ్వరీ...!!



**బోయకొండ(చౌడేపల్లి), సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాల్లో భాగంగా మూడవ రోజు గురువారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా అవతారమెత్తారు. ఉదయాన్నే వేద పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో విశేషాభిషేకం, అలంకరణ గావించారు. బెంగళూరుకు చెందిన మంజుల, రామోజీగౌడ, చిక్ బళ్ళాపూర్ నారాయణస్వామి, లక్ష్మీదేవమ్మ, బి.కొత్తకోట సాయినిరంజన్, సకల శ్రీకాంత, శ్రీదేవి, పుంగ నూరు మేలుపట్ల శవకుమార్, ధనలక్ష్మీ, తిరుపతి వేణుగోపాల్‌రెడ్డి,సుగుణలు ఉభయదారులుగా వ్యవహరించారు. వారిచే ఆలయ ప్రాంగణంలో హోమాది కార్యక్రమాలునిర్వహించారు. ఇఓ, ఉపకమీషనర్ఏకాంబరం, ఆలయఅధికార, అర్చక, సిబ్బందిసేవలందించారు.

## సేంద్రియ సేద్యం సర్వదా క్షేమం : డిపిఎం వాసు



**చౌడేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం మానవాళికి శ్రేయోదాయకమని వ్యవసాయశాఖ అనుబంధ సంస్థ డిపిఎం వాసు అన్నారు. మండలంలోని గాజులవారిపల్లికి చెందిన రాము అనేరైతుచే ఏర్పాటు చేయబడ్డ ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని ఆయన ప్రారంభించాడు. రసాయనిక ఎరువుల వాడకం పెరగడంతో ప్రజాజీవనం అతలాకుతలమవు తోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలన్నారు. అందుకు కావాల్సిన విత్తనాలు, జీవామృతం వంటివి గాజుల వారిపల్లి ప్రకృతి క్షేత్రంలో పంపిణీ చేస్తారన్నారు. అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక రైతులు పాల్గొన్నారు.

## కాత్యాయనీదేవిగా కొలువుతీరిన వైష్ణవీమాత



**చౌడేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** పుదిపట్ల స్వయంభు వైష్ణవీదేవి ఆలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని కాత్యాయనీదేవిగా అలంకరించారు. ఉదయాన్నే ఆలయంలో ప్రధానార్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి. అమ్మ వారికి పంచామృతాభిషేకం, అలంకరణ గావించారు. పుంగ నూరుకు చెందిన బాలాజీరావు, అనసూయ, నాగరాజశెట్టి, లలిత, నారాయ ణశెట్టి, ధనలక్ష్మిలు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ నిర్మాణ కర్త వినోద్‌కుమార్‌రెడ్డి వసతులు సమకూర్చారు.

## పౌష్టికాహారంతో తల్లీబిడ్డ క్షేమం

**చౌడేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** పౌష్టికాహారంతో తల్లీబిడ్డలు క్షేమంగ వుంటారని ఐసిడిఎస్ ఎసిడిపిఓ సుజాత అన్నారు. మండలంలోని దిగువపల్లి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో పౌష్టికాహార మాసోత్సవాన్ని నిర్వహించారు. గర్భవతిగా వున్న మహిళలు సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా వుంటాడన్నారు. తక్కువ ఖర్చుతో చుట్టుపక్కల లభించే ఆహారాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ సులోచనా, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీనదయాళ్ జన్మదినం



***పలమనేరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:*** పండిట్ దీనదయాళ్ జన్మదిన వేడుకలు పలమనేరులో గురువారం ఘనంగా జరుపుకున్నారు. గంటావూరు 5వ వార్డులో బిజెపి పట్టణ కార్యదర్శి జగన్నాధగౌడ్ ఆధ్వర్యంలో దీనదయాళ్ చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు కొని యాడారు.పట్టణ అధ్యక్షుడుశక్తిప్రసాద్,ఉపాధ్యక్షుడు హేమ చంద్ర, మైనార్టీ నాయకుడు ముబారక్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలమనేరులో ప్రపంచ పరిశుభ్రత దినోత్సవం

**పలమనేరు టౌన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** తిరుమల డైరీ ఆధ్వర్యంలో పలమనేరులో గురువారం ప్రపంచ పరిశుభ్రత దినోత్సవం నిర్వహించారు. ఎస్‌విసిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డైరీ మేనేజర్ పత్తినాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాల ఆవరణను శుభ్రపరచి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడకు ప్రశ్నార్థక మౌతున్న ప్లాస్టిక్‌ను అరకట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టుల్లో సకాలంలో కౌంటర్లు దాఖలు

– తహసిల్దార్లను ఆదేశించిన కలెక్టర్ సుమిత్‌కుమార్

**చిత్తూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** రెవెన్యూ కేసులకు సకాలంలో స్పందించి జిల్లా ప్రధాన కోర్టులో కౌంటర్లు దాఖలు చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ తహసిల్దార్లను ఆదేశించారు. జిల్లాలో పెండింగ్‌లో వున్న రెవెన్యూ కేసులకు సంబంధించి గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్ జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్‌తో కలిసి తహసిల్దార్లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రధాన న్యాయస్థానంలోని 14 కోర్టుల పరిధిలో రెవెన్యూ శాఖకు సంబంధించి మొత్తం 59 కేసులు వుండగా ఇందులో 27 కేసులు ఎక్స్‌పార్టీగా గుర్తించడం జరిగిందని, వీటికి సంబంధించి సత్వరం కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్‌లో తహసిల్దార్లు, ఎంపిడిఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఒకరికి కారుణ్య నియామక ఉత్తర్వులు

**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో కారుణ్య నియామకం కింద ఒకరిని నియమిస్తూ మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ గురువారం నియామక ఉత్తర్వులు అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో పిహెచ్ వర్కర్‌గా విధులు నిర్వహిస్తూ వేదవతి గత ఏడాది మార్చిలో మృతి చెందారు. ఆమె కుమారుడు దుర్గాప్రసాద్‌కు కారుణ్య నియామకం కింద ఆఫీసు సబార్డినేట్‌గా ఉద్యోగ నియామకం చేస్తూ కమీషనర్ నరసింహప్రసాద్ గురువారం ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్ పాల్గొన్నారు.

## ఘనంగా దీన్ దయాళ్ జయంతి వేడుకలు



**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పట్టణంలోని బేరి వారి మండపం వద్ద గురువారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రూపకర్త పండిట్ దీన్ దయాళ్ జయంతి వేడుకలను రాష్ట్ర బిజెపి ఉపాధ్య క్షుడు కోలా ఆనంద్ కుమార్ సారధ్యంలో ఘనంగా నిర్వహించారు. బేరివారి మండపం వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ఆర్‌యస్‌యస్ అధ్యక్షుడుగా భారతీయ జనసంఘ్ ఏకాత్మతా మానవతావాది, సిద్ధాంత కర్త, భారతీయజనతాపార్టీ హైం దవ సిద్ధాంత కర్తగా, దేశం కోసం పసి తనంనుంచి పాటు పడిదేశ ప్రజల ఐక్యత కోసం తన ప్రాణాలను తృణ ప్రాయంగా సమర్పించిన వ్యక్తి పండిట్ దీన్ దయాళ్ అని కోలా ఆనంద్ వివరించారు. ఈ కార్యక్రమాల్లో మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, గరికపాటి రమేష్‌బాబు, కొండేటి గోపాల్, జివి అమర్‌నాద్, అమ్మపాళం రమణారెడ్డి, ప్రజ్ఞశ్రీ, కిరణ్, వెంకటేశ్వర్లు, కోనేటి అయ్యప్ప, వాసుయాదవ్, పాల్గొన్నారు.

## 10 గంటల వద్దనే వద్దు: 8 గంటల పని విధానమే ముద్దు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**ప్రభుత్వాలు ప్రభుత్వోద్యోగుల పని గంటలను ఎపెంచుతూ నిర్ణయం తీసుకోవటం దారుణమని ఏఐటియుసి గురు వారం శ్రీకాళహస్తిలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ధర్నా నిర్వహించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వాలు దానిని తుంగలో




తొక్కి పని గ ంటలను పెంచుటకు సాహసించటం దారుణమని ధ్వజమెత్తారు. కార్మిక విధానాలతో శాసనమండలిలో తీర్మానం ఆమోదింపజేయటం ఉపసంహరించుకోవాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తిరవి నియోజకవర్గ కార్యదర్శి తొండు మల్లికార్జున్ సారధ్యంలో అందోళనా కార్యక్రమాలను చేపట్టారు. ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మునిచందు, మురళి, శివ, అంజి, పాండు పాల్గొన్నారు.

## బాల త్రిపురాసుందరి దేవిగా దక్షిణ కాళిమాత



**శ్రీకాళహస్తిరూరల్,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండలంలో వెలసిన దక్షిణకాళీ మాత ఆలయంలో వెలసిన కాళికా దేవి నవరాత్రి మహోత్సవాల్లో బాగంగా గురువారం బాలత్రిపురా సుందరిగా దర్శనం ఇచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి దక్షిణంగా కైలాసగిరి కొండ కొనల్లో వెలసిన అతి పురాతనమైన ఆలయం దక్షిణ కాళీమాత ఆలయం ఇక్కడ వెలసిన అమ్మవారికి శ్రీకాళహస్తి పరిసరాల్లోనే కాకుండా తమిళనాడు, కర్నాటకల నుంచి వచ్చే భక్తులు విశేష సంఖ్యలో దర్శించుకుంటున్నారు. నవరాత్రి ఉత్సవాల ఉభయదారులుగా నేలటూరి గోపినాథ్‌రెడ్డి, కీర్తిరెడ్డి, శ్రేయస్ రామిరెడ్డిలు వ్యవహారిస్తున్నారు. ప్రతి రోజూ ఇక్కడ వచ్చే భక్తుల కోసం భోజన వసతి కల్పించారు. ప్రతి రోజూ అలంకారాలను చంద్రస్వామి నిర్వహిస్తున్నారు.

## శీతలాంబను దర్శించుకున్న మాజీ ఎంఎల్‌ఏ

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న దేవి నవరాత్రి మహోత్స వాల్లో భాగంగా గురువారం కొత్తపేటలోనీ శీతలాంబ అమ్మవారిని మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి తన సహచరులతో కలసి దర్శించుకు న్నారు. వారికి ఈ ప్రాంతానికి చెందిన పాలమంగళం రవి సారధ్యంలో స్వాగతం పలికారు. అమ్మవారిని



దర్శించుకున్న వారికి తీర్థ ప్రసాదాలను అందించారు. ఆయనతో పాటు మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, కంఠా ఉదయ్, అంజూరు గిరిబాబు, ఫజల్ తదితరులు ఉన్నారు.

## కామాక్షి దేవి అలంకారంలో సదాశివేశ్వరుడు



**శ్రీకాళహస్తిరూరల్,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** ఏర్పేడు మండలం కందాడ గ్రామంలో వెలసిన సదాశివేశ్వరాలయంలో నవరాత్రి మహోత్స వాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఇక్కడ వెలసిన సదాశివే శ్వరునికి గురువారం కామాక్షి దేవి అలంకారాన్ని నిర్వహించారు. ఉభయదారులుగా కందాడ సర్పంచ్ వీరరాఘవ రెడ్డి శ్రీదేవిలు వ్యవహారిస్తున్నారు. గురువారం ప్రత్యేకాలంకారం నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన జరిపారు. చుట్టుపక్కల ప్రజలు రాగా ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు ధనంజయస్వామి, నారాయణ స్వామి, పండు స్వామి భక్తులకు దర్శనాలు ఏర్పాటు చేసారు. అన్నదానాలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో దాము, మల్లికార్జున్‌బాలకృష్ణ విజయకుమార్, తులసీ, మునెయ్య, గ్రామ ప్రజలు పాల్గొ న్నారు. వచ్చిన వారికి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసారు.

## ప్రభుత్వోద్యోగం రావాలంటే తెలుగుదేశం ఉండాలి!

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** ప్రభుత్వ కొలువు కావాలంటే తెలుగుదేశం పరిపాలన ఉండాలని జనం అంటున్నారని తెలుగుదేశం నాయకులు అన్నారు. గురువారం ఏర్పాడు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ ఉమేష్‌రావు మాట్లాడుతూ నాడు ఇచ్చిన హామీ మేరకు ఒక్కరోజులో 15,941 మందికి



అపాయింట్ మెంట్లు ఇవ్వటం గమనించదగ్గ విషయం అని వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని విద్యావంతుల సమాజం ఒక సెంటిమెంట్ అయ్యిందంటే దానికి కారణం డిఎస్‌సి చరిత్రే చెబుతుందన్నారు. ఓ చరిత్రను ప్రభుత్వం కొనసాగించటం పట్ల హర్షం వ్యక్తం చేసారు. డిఎస్‌సికి 5.3లక్షల మంది హాజరు కాగా ఎంతో పకడ్బందీగా నిర్వహించారన్నారు. ఈ మీడియా సమావేశంలో దేశం నాయకులు మిన్నల్‌రవి, బీమాల భాస్కర్, కోట చంద్రశేఖర్, మణి, భరత్‌తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యా డిగ్రీ కళాశాల క్యాంపస్ డ్రైవ్‌లో 32 మంది ఉద్యోగాలకు ఎంపిక




**పుత్తూరు రూరల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** పుత్తూరు మున్సిపాలిటీ, గోవిందపాళెంలోని శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో గురువారం మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారు బెంగళూరుకు చెందిన గ్లో లాజిక్స్ సొల్యూషన్ కంపెనీలో ఉద్యోగాలకు నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 110 మంది పాల్గొనగా వివిధ దశలలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 32 మంది తృతీయ సంవత్సరం బీఎస్సీ, బీకాం విద్యార్థులు నియామకం చెందారు. వీరికి గ్లో లాజిక్స్ సొల్యూషన్ కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్‌లు పూజ, నగేష్, వైభవి నియామక పత్రాలు అందజేస్తూ, నాలుగు నెలల ఇంటెన్షిప్ కాలంలో నెలకు 30 వేల రూపాయలు, ఇంటెన్షిప్ తదనంతరం నెలకు 50 వేలు రెగ్యులర్ జీతం వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ చిత్తూరు జిల్లా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వెంకటప్రసాద్, శ్రీ విద్యా కళాశాలల చైర్మన్ ఉమామహేశ్వర్, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.మాణిక్యం, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ గోపి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## సమస్యలపై ముఖ్యమంత్రికి శంకర్‌రెడ్డి వినతి

**సత్యవేడు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** సత్యవేడు నియో జకవర్గం, మండలంలోని పలు సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు నియోజకవర్గ టీడీపీ కార్యక్రమాల సమన్వయకర్త శంకర్‌రెడ్డి వినతిపత్రం అందించారు. గురువారం తిరుపతి తాజ్ హోటల్ హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని శంకర్‌రెడ్డి కలసి ఇక్కడ సమస్యలను విన్నవించారు. అధ్వానంగా మారిన నాగలాపురం వయా టీపీ



కోట మార్గంలో చిన్నపాండూరు, టీపీ పాళెం నుంచి వెంకటరాజుల కండ్రిగ వరకు కొత్త తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు పాటు సత్యవేడు టు ఊత్తుకోట మెయిన్ రోడ్డు పనులకు నిధులు, వెంకటరాజుల కండ్రిగ వద్ద దెబ్బతిన్న వంతెనను నిర్మించడం వంటి పనులకు నిధులు మంజూరు చేయాలని కూరపాటి శంకర్‌రెడ్డి వినతిపత్రంలో పేర్కొన్నారు. పనులు వెంటనే చేపట్టి పూర్తయేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ని కోరారు. అనంతరం ముఖ్యమంత్రితో పాటు కూరపాటి శంకర్‌రెడ్డి తిరుమలకి వెళ్లి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

## ..రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహనా కార్యక్రమం

**తిరుపతి విద్య సెప్టెంబర్ 25 ప్రభాత వార్త:** స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో గురువారం తిరుపతి రూరల్, పెరుమాళ్ళపల్లి పంచాయితీ, ఎస్వీ నగర్ స్వయం సహాయక సంఘ మహిళలకు రుతుక్రమ పరిశుభ్రత పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు, మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసోసియేట్




డా.ఇ. కోన ప్రభ మాట్లాడుతూ సమాజం శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎంత ముందుకు వెళ్తున్నప్పటికీ, రుతుక్రమ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రతపై ఇప్పటికీ చాలామంది మహిళలకు సరైన అవగాహన లేదని పేర్కొన్నారు. రుతుక్రమ సమయంలో సరైన పరిశుభ్రత పాటించకపోతే ఇన్ఫెక్షన్లు, పునరుత్పత్తి వ్యవస్థకు సంబంధించిన అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం వు న్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ మిత్ర ఆర్.స్వప్న, మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్ డా.ఎం.ఇంద్రాణి, స్వయం సహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.



## క్యాన్సర్ పై అవగాహన సదస్సు

**తిరుపతి విద్య సెప్టెంబర్ 25 ప్రభాత వార్త:**ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్ సహకారంతో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా క్యాన్సర్ అండ్ రీసెర్చ్ ఆసుపత్రి డాక్టర్ ఎస్ లక్ష్మీ సంధ్య మాట్లాడుతూ ప్రారంభ దశలో గుర్తిస్తే క్యాన్సర్ పూర్తి స్థాయిలో కట్టడి చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సమతుల ఆహారం, వ్యాయామం, ధూమపానం, మద్యానికి దూరంగా ఉండడం ద్వారా క్యాన్సర్ నివారణ సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ సుజాత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి రాజమోహన్ రెడ్డి, సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో... ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**తిరుపతిరూరల్, సెప్టెంబర్25 ప్రభాతవార్త:** తిరుపతి రూరల్ మండలం సి.గొల్లపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ సుకన్య ఆధ్వర్యంలో పంచా యతీలోని ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేసారు. 'స్వస్త్ నారీ శక్తి పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వైద్య పరీక్షలతో రక్త పరీక్షలు నిర్వహించి, తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని డాక్టర్ సుకన్య తెలిపారు. వర్షాకాలంలో తీసుకోవాల్సి జాగ్రత్తలను సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గొల్లపల్లి సర్పంచ్ విదుదల రవికుమార్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





## అన్నపూర్ణాదేవి అలంకరణలో మూలస్థాన ఎల్లమ్మ

**తిరుపతిరూరల్, సెప్టెంబర్25 ప్రభాతవార్త:** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీమూలస్థాన ఎల్లమ్మ అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తిరుపతిరూరల్ తుమ్మలగుంట చెంచువారి కాలనీలో వెలసిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభ వంగా జరుగుతున్నాయి. నవరాత్రి మహోత్సవాలలో భాగంగా అమ్మవారి ఆల యం వద్ద గురువారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉభయదారులు సురేష్‌బాబు, భారతి దంపతులు, యశస్విని, లక్ష్మీశ్రీకాంత్‌లు మూలస్థాన ఎల్లమ్మకు సేవలం దించారు. ఉభయదారులకు ఆలయ ధర్మకర్త బిరుదాల సిద్దారెడ్డి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, తీర్థప్రసాదాలు అందజేసారు.

## ఆరోగ్య ఫలితాలను మెరుగు పరచడం కోసమే వైద్య శిబిరాలు

**సత్యవేడు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** మహిళలు, పిల్లల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడం కోసమే ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు సత్యవేడు మండలం దాసుకుప్పం పీహెచ్‌సీ వైద్యాధికారి క్రిస్టల్ దాస్ తెలిపారు. గురువారం మదనంబేడు గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచ్ శివరంజని, వెంకటేశులు అధ్యక్షతన స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఈ శిబిరంలో అంటు వ్యాధి కాని, వ్యాధుల కోసం స్క్రీనింగ్ చేస్తున్నామన్నారు. శిబిరంలో పాల్గొన్న రోగులను వైద్యాధికారి పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది రక్తపోటు, మధుమేహం, గర్భాశయ వ్యాధులు, నోటి క్యాన్సర్ వ్యాధులకు స్క్రీనింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ అధికారిణి దేవకుమారి, సూపర్‌వైజర్ చెంచులక్ష్మి, పౌష్టికాహారంపై అవగాహన కల్పించడంతో పాటు పలువురు మహిళలకు పోషకాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాసుకుప్పం పీహెచ్‌సీ సూపర్‌వైజర్ మురళి, ఎంపీహెచ్‌ఈవో సుబ్రహ్మణ్యం, ఏఎన్ఎం సరస్వతీ, సుమలత, ఎంఎల్‌హెచ్‌పీలు కౌసల్య, సౌమ్య, ప్రియ, సుమ, మేఘన, భానుప్రియ, ఆశ వర్కర్ యశోద, పాల్గొన్నారు.



## పని భారాన్ని తగ్గించండి : సీపీఎం



**సత్యవేడు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** మండలంలో పని చేస్తున్న కార్మికులకు 13 గంటలు వద్దు 8 గంటలే ముద్దు కార్మికుల, ఉద్యోగుల చట్టబద్ధ హక్కు 8 గంటల పని దినాన్ని 13 గంటలుగా మార్చే నిర్ణ యాన్ని ఉపసంహరించుకోవాలని సీఐటీయూ నాయ కులు రమేష్ డిమాండ్ చేశారు. 13 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ ప్రాంతీయ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని అందులో భాగంగానే అసెంబ్లీలో 8 గంటల పని దినాన్ని 13 గంటలుగా నిర్ణయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు దాసోహమయ్యాయి అనడానికి ఇదే ఉదాహరణ అని తెలిపారు. మహిళలను రాత్రి షిఫ్టులలో సైతం పని చేయించుకోవచ్చని వీరికి 13 గంటల పని విధానాన్ని అమలు చేయడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ మునస్వామి, విజయభాస్కర్, ఆస్పత్రి శానిటేషన్ వర్కర్స్ నేత దేవా, సోము, శాంతి, చిలకమ్మ, శివ తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార తోటలు, మిద్దె తోటల పెంపకంపై విజ్ఞాన యాత్ర

**తిరుపతి కలెక్టరేట్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి వారు భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి–జాతీయ వ్యవసాయ పరిశోధనా నిర్వహణ సంస్థ హైదరాబాదు వారి సహకారంతో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా పోషకాహార తోటలు, మిద్దె తోటల పెంప కంపై నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో గురువారం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, గృహ విజ్ఞాన శాస్త్ర వేత్త బి.దివ్యసుధ, రైతుల్ని విజ్ఞాన యాత్రకు పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంకు తీసుకెళ్ళి వివిధ విభాగాలను సందర్శించి పోషకాహార తోటలు, మిద్దెపైన తోటల పెంపంకాలపై మహిళలకు, రైతులకుఅవగాహన కల్పించారు. ఈ యాత్రలో 30 మంది షెడ్యూల్ కులాల రైతులు పాల్గొన్నారు.





## చంద్రఘంట అలంకరణలో తృతీయ దుర్గ

వైభవంగా "శ్రీ ఉగ్రప్రత్యంగిరాకాళి" నవరాత్రి ఉత్సవాలు

**చంద్రగిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:**చంద్రఘంట అలంకరణలో తృతీయ దుర్గ భక్తులకు దర్శనమి చ్చారు. తొండవాడ పంచాయతీలోని శ్రీ ఉగ్రప్రత్యం గిరా కాళీపీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలను పీఠాధిపతి సూరీ స్వామి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం 6 గంటల నుండి 7.30 గంటల వరకు అమ్మవారికి అభిషేకం జరిపించారు. తదుపరి 9 గంటల నుండి 12 గంటల వరకు చంద్రఘంట హోమం నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవమూర్తి వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణతో దేదీప్యమానంగా ముస్తాబు చేశారు. అమ్మవారి సేవకు చంద్రగిరికి చెందిన సక్కూరు సక్కుబాయి, తిరుపతికి చెందిన దాసుగారి ఉమామహేశ్వర్ రెడ్డి, మహాలక్ష్మి దాతలుగా వ్యవహరించారు.

## శ్రీభువనేశ్వరీ దేవి అలంకరణలో మరకతశక్తి కాళీదేవి

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** రాయలచెరువు సమీపంలోని శ్రీశక్తి పీఠంలో దశ మహావిద్య దేవతల దివ్యజ్వాలలో భాగంగా గురువారం శ్రీభువనేశ్వరీ దేవి అలంకరణలో శ్రీమరకత శక్తి కాళీదేవి భక్తులకు దర్శనమిచ్చారు. కుర్తాళం పీఠాధిపతి సిద్దేశరానంద మహాభారతి స్వామి ఆధ్వర్యంలో రమ్యానందభారతి అమ్మవారికి పంచామృతాభిషేకం, వివిధ రకాల హోమాలు నిర్వహించారు. విశిష్ట పూజ, హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. శ్రీమూర్తులకు సువాసినీ పూజ చేపట్టారు. ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో పాల్గొని గురుదేవతల అనుగ్రహాన్ని పొందారు. కళాకారులచే గానకచేరి, మరకతశక్తి అమ్మవారికి దర్బారు సేవ నిర్వహించారు.



## తెలుగు సినీపరిశ్రమకు ఆయన లేనిలోటు తీర్చలేనిది

-బాలసుబ్రమణ్యంకు రంగస్థలి నివాళులు



**తిరుపతి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** తెలుగుసినీ పరిశ్రమకు గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం లేని లోటు తీర్చలేనిదని రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి, కళాకారులు తెలిపారు. ఎస్పీ బాలు వర్ధంతిని గురువారం చిగోరా కార్యాలయంలో నాయీబ్రాహ్మణసంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, చిత్రనపు హనుమంతరావు, గుండాల గోపీనాదరెడ్డి, కళాకారులు కెవెన్ రాజ, శాంభోలుహరినాథ్ తదితరులు బాలు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన జీవితవిశేషాలు, చిత్రరంగానికి అందించిన సేవలను కొనియాడారు.

## తహసిల్దార్ కార్యాలయానికి వెంటనే మరమ్మతులు చేయండి : కలెక్టర్



పాలసముద్రం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త పాలసముద్రం మండల తహసిల్దార్ వారి కార్యాలయాన్ని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయాన్ని వెంటనే మరమ్మతులు చేయాలని పిఆర్ ఏఈకి ఆదేశాలు జారీ చేశారు. దీనికి సంబంధించి వారం రోజుల్లో తహసిల్దారు ఖాతాలోకి కావలసిన మొత్తాన్ని జమ చేస్తామని, భవనాన్ని నాణ్యతగా మరమ్మతులు చేయాలని సూచించారు. అనంతరం మండలంలో మానవాళికి హాని కలిగించని ప్రకృతి వ్యవసాయంతో పంటలు పండించే వెల్ నెస్ సెంటర్లను సందర్శించారు.

# తిరుపతి డివిజన్

## ముఖ్యమంత్రికి వీడ్కోలు పలికిన విజయ్‌బాబు



**పుత్తూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** బ్రహ్మో త్స వాల సందర్బంగా తిరు పతికి వచ్చి శ్రీవారి దర్శనా నంతరం తిరిగి వెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును తెలు గుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు మర్యాదపూర్వ కంగా కలిసి వీడ్కోలు పలికారు. గురువారం తిరుపతిలోని తాజ్ హోటల్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా వీడ్కోలు పలికారు.

## బాధితులకు అన్నీ విధాలుగా అండగా ఉంటాం

ఎమ్మెల్యే ఆదిమూలం

**పిచ్చాటూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త** బాధితులకు అన్నీ విధాలుగా అండగా ఉండడమే ల క్ష్యంగా పని చేస్తానని ఎమ్మెల్యే కోనే టి ఆదిమూలం స్పష్టం చేశారు. గురువారం నారాయణవనంలో వి విధ మండలాలకు చెందిన తొమ్మిది మంది బాధితులకు రూ. 5.11



లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఇందులో పిచ్చాటూరు మండలం వెంగలత్తూరూకు చెందిన ఎన్.హరీష్ బాబుకు రూ.32,897లు, గోవర్ధనగిరి కి చెందిన ఎ.వరలక్ష్మికి రూ.52,284లు, వరదయ్య పాలెం కు చెందిన రెడ్డి మాధవికి రూ.83,000లు, డి.నాగభూషణమ్మకు రూ.1,52,187లు, నాగలాపురం మండలంలోని వేభాక్కం కు చెందిన బి.మురళికి రూ. 31,395లు, నాగలాపురంకు చెందిన జి.మనోహరన్ కు రూ.27,348లు, నారాయణవనంకు చెందిన ఎన్.జానిమకు రూ.11,441లు, భీముని చెరువుకు చెందిన డి.గణపతికి రూ.37,205లు, తుంబూరుకు చెందిన ఎన్.రాజన్‌కు రూ.83,362లు, మొత్తం 9 మంది బాధితులకు రూ.5,11,119లు చెక్కుల రూపంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాదితులు వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రభుత్వ సాయం కోసం తనను ఆశ్రయించారన్నారు. తక్షణం స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయం తన సిఫార్సును పరిశీలించి తొమ్మిది మంది బాధితులకు రూ.5.12 లక్షలు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఛైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి, టిడిపి నేతలు మురళి, రమేష్, బాధితులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల సవరణను ఉపసంహరించుకోవాలి -

ఏఐటీయూసీ డిమాండ్




**పుత్తూరు రూరల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** పెరి గిన ధరలకు అనుగుణంగా వేతనాలను సవరించాలని రాష్ట్రంలో కార్మికుల పని గంటలను 8 నుంచి 13కు పెంచుతూ శాసన సభ, శాసన మండలి చేసిన తీర్మానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యుడు మహేష్ డిమాండ్ చేశారు. పని గంటలు పెంపు నిర్ణయాన్నిరద్దు చేయాలని కోరుతూ గురువారం స్థానిక భవన నిర్మాణ కార్మికుల కూడలి వద్ద ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షుడు, కార్యదర్శి గోపి, కార్యదర్శి చంద్రబాబు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా కనీస వేతనాలను ప్రభుత్వం సవరించలేదని, తక్షణమే కనీస వేతనాలను ప్రస్తుత ధరలకనుగుణంగా సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పెట్టుబడి దారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేసేందుకు పని గంటలు పెంచిందని ఆరోపించారు. ఏఐటీయూసీనాయకులుకైలాసం, భాస్కర్, వెంకటముని, భవననిర్మాణ కార్మికులుపాల్గొన్నారు.

## పుత్తూరులో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలు

**పుత్తూరు రూరల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు పుత్తూరు మండల కమిటీ మండల అధ్యక్షుడు జై.గిరిప్రసాద్, చెన్నకేశవ ఆధ్వర్యంలో స్థానిక పుత్తూరు పట్టణం కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలు నిర్వహించారు. జిల్లా కార్య దర్శి



కె.బాబు మాట్లాడుతూ ఏకాత్మ మానవ తావా ద సిద్ధాంతా రూపకర్త సంఘ సంస్కర్త అర్థ శాస్త్రవేత్త రా జకీయ నాయకులు భారతీయ జనతా పార్టీ ప్రతిష్ట పునాదులు వేసిన సమర్థులు నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసిన మహానుభావుడుకీర్తిశేషులుపండిత్‌దీనదయాల్‌ఉపాధ్యాయ స్మరించుకు న్నారుఅసెంబ్లీ కన్వీనర్ కె.హరిబాబు, సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, మహాదేవరాయులు, శేఖర్, ఆర్ముగం, రామూర్తి, వెంకటరాయల్, నాగరాజు, సుధాకర్, సుధీర్, కుప్పయ్యతదితరనాయకులుపాల్గొన్నారు.



## లక్ష్మిదేవి అలంకరణలో శ్రీకామాక్షిదేవి

**పుత్తూరు రూరల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో దేవి శరన్న వరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ కామాక్షి దేవుని శ్రీ లక్ష్మిదేవి అలం కరణలో సుందరంగా అలంకరించారు. ఉదయం ఆలయంలోని మూల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. అలాగే ఆలయ ఆవరణలో ఉన్న పరివార దేవతలకు కూడా అభిషేకాలు, అలంకరణలు చేశారు. ఉభయ దాతగా ఆలయ చైర్మన్ దిలీప్ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పన్నీరు కాలువలో జోరుగా ఆక్రమణలు..

**రేణిగుంట,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీ సర్వే నంబర్ 929 పన్నీరు కాలవనందు కొంతమంది కాలువ పోరంబోకు స్థలాన్ని ఆక్రమి స్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడంపై తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. కొంతమంది యధేచ్చగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తున్నారన్నారు. అక్రమ కట్టడాల వల్ల పంట పొలాలకు నీరు అందదని ఆవేదన చెందుతూ వెంటనే ఆక్రమణలను నిలిపివేయాలని స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడానికి సమాయత్తమయ్యారు.



## అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత పండిట్ దీన దయాళ్




**తిరుపతి రవాణా, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ, సిద్ధాంతాల నుండి స్ఫూర్తిని పొందుతూ బిజెపి తిరుపతి గంగమ్మ గుడి శక్తి కేంద్ర ప్రముఖులు అంజలి ఘటించారు. బిజెపి తిరుపతి గంగమ్మ గుడి శక్తి కేంద్ర ఇంచార్జ్ గుండాల గోపినాథ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం వద్ద వారి చిత్రపటానికి పుష్పాలంకరణ చేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు కట్టమంచి చంద్రబాబు యాదవ్ బిజెపి సెంట్రల్ మండల ఉపాధ్యక్షుడు తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి బిజెపి 82 83 84 85 బూత్ అధ్యక్షులు ప్రసాద్ బాబు విజయభాస్కర్ రెడ్డి విగ్రహాల కళ్యాణి బిజెపి నాయకులు రామకృష్ణారెడ్డి అన్నా రెడ్డి రాజశేఖర్ రెడ్డి పురోహితుడు సురేష్ స్వామి రంగస్థలం కార్యదర్శి కే ఎన్ రాజాబాబు నాయుడు చంద్ర బాబు నాయుడు

## అన్నపూర్ణా దేవి అలంకరణలో శ్రీశక్తి చాముండేశ్వరిదేవి

**తిరుపతిరూరల్, సెప్టెంబర్25 ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రు లలో భాగంగా నాలుగో రోజు శ్రీశక్తి చాముండేశ్వరి దేవి అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తిరుపతిరూరల్ తుమ్మలగుంట క్రాస్, ఎల్ఎస్ నగర్‌లో వెలసిన శ్రీశక్తి చాముండేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు కన్నులపండువుగా జరుగుతున్న విషయం తెల్సిందే. గురువారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అలంకారము, హోమం నిర్వహించారు. ఉభయ దారులు వైవి.రమణప్ప, వై.అవివేలు, యం.నాగరాజు, యం .అనిత, పి.ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసులు దంపతుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేసారు. ఉభయదారులకు ఆలయధర్మకర్త బిరుదాల భాస్కర్‌రెడ్డి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, అమ్మవారికి చీరతో పాటు అమ్మవారికి తీర్థప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా వేణు గోపాల్ నాయుడు దంపతులు, తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి, కత్తి సుధాకర్, నాగూరు శ్రీనివాసులు పాల్గొన్నారు. భక్తి సంగీతకులు యశోద బృందంచే పాడిన పాటలు భక్తులను అలరించాయి.





## గాయత్రి దేవి అలంకరణలో దుర్గాదేవి

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** సూరావారిపల్లి సమీపంలోని సురభి గోసంరక్షణ శాలలో దశరా ఉత్సవాలను పురస్కరి ంచుకుని గురువారం దుర్గాదేవి అమ్మవారు గాయత్రిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి వివిధ రకాల సుగంధద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి, నూతన వస్త్రాలు ధరింపజేసి పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ధుని పూజ, గోపూజ, హారతి వంటి విశేష పూజా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## పేదలకు మేలు కోసమే జీఎస్టీ తగ్గింపు



వెంకటగిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: అనేక వస్తువులపై జీఎస్టీని తగ్గించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదలకు మేలు చేశారని నెల్లూరు ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి తెలిపారు. జీఎస్టీ తగ్గించినట్లు ప్రచారం చేస్తూ వెంకటగిరి పట్టణ పురవీధుల్లో నియోజకవర్గ ఇన్చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు, పార్టీ కార్యకర్తలు నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గించడం వల్ల పేదలు సంతోషిస్తున్నట్లు తెలిపారు. ఆర్ అండ్ బి అత్యధిక గృహం వద్ద బిజెపి జిల్లా అధ్యక్షులు చామంతి ఆర్ అండ్ బి అత్యధిక గృహం వద్ద బిజెపి జిల్లా అధ్యక్షులు ఆమంచి శ్రీనివాసులతో కలిసి సురేష్‌రెడ్డి, ఎస్.ఎస్.ఆర్ నాయుడు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గురు ప్రసాద్, నియోజకవర్గ మాజీ కన్వీనర్ టిటి మణి, రాయి దేవికచౌదరి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణమూర్తి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## శ్రీహరికోటలో ఘనంగా సతీష్‌ధవన్ జయంతి



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోటలో సతీష్‌ధవన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. షార్‌లోని జీరో పాయింట్ సతీష్‌ధవన్ సర్కిల్‌లో ఉన్న సతీష్‌ధవన్ విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించారు. గగన్‌యాన్ కంట్రోల్ సెంటర్, సూళ్లూరుపేటలోని సతీష్‌ధవన్ మెమోరియల్ హాస్పిటల్‌లో సతీష్‌ధవన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం ఏర్పాటుకు ఆయన చేసిన సేవలను గురించి పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ ఎస్.ముత్తుచెలియన్, కంట్రోలర్ జి.రమేష్‌బాబు, పలువురు షార్ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో స్వచ్ఛతాహి సేవ



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్.. ఏక్ ఘంటా.. ఏక్ సాత్ అనే శ్రమదాన కార్యక్రమాన్ని స్వచ్ఛ ఉత్సవ్ 2025 అనే పేరుతో గురువారం నిర్వహించారు. కమిషనర్ కె.చిన్నయ్య ఆధ్వర్యంలో మున్సిపల్, సచివాలయ, పారిశుధ్య, మెప్మా సిబ్బంది, స్థానిక ప్రజల సహకారంతో గురుకుల బాలికల ఉన్నత పాఠశాలలో, పురపాలక సంఘ కార్యాలయంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. పట్టణ ప్రజలు ప్లాస్టిక్ నిషేధంలో సహకరించాలని, చెత్త వేసేందుకు ప్రత్యేక మైన డస్ట్ బిన్‌లను వాడుకుని వాటిని మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని కమిషనర్ కోరారు. ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించి ర్యాలీతో ప్రజలకు అవగాహన కల్పించారు.

## 18వ మహాసభలను జయప్రదం చేయండి



చిల్లకూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: మండల పరిధిలోని చిల్లకూరు సెక్టార్, గూడూరు మండల పరిధిలోని చెన్నూరు సెక్టార్‌లలో అంగన్వాడి కార్యకర్తల సమావేశం అధ్యక్ష, కార్యదర్శులు ఏ.ఇంద్రావతి, బి.ఎస్.ప్రభావతి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది. గూడూరు సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య, ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్ పాల్గొన్నారు. అనంతరం చిల్లకూరు సెక్టార్ అంగన్వాడి కార్యకర్తల నుండి విశాఖపట్నంలో 2025 డిసెంబర్ 31, నుంచి 2026 జనవరి 4 వరకు ఐదు రోజులు పాటు జరగనున్న సిఐటియు అఖిలభారత 18వ మహాసభలుకు విరాళాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నూరు సెక్టార్ అంగన్వాడి లీడర్ ఎం.ప్రసన్న, కామాక్షి, చిల్లకూరు సెక్టార్ నుండి ఏ.పెంచలమ్మ, కె.లీలావతి, డి.విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకమ్ టాక్స్ అవగాహన కార్యక్రమం




గూడూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: హోటల్ మహేంద్ర ఎలైట్‌లో ఇంకమ్ టాక్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆదాయపు పన్ను అధికారి శ్రీ ఆషిష్ కుమార్ ఆదాయపు పన్ను ఇన్స్పెక్టర్ జి. నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. పాన్‌ఆధార్ లింకింగ్, ఆఈటీఆర్‌లు సమయానికి దాఖలు చేయడం, ఆలస్యంగా రిటర్న్ దాఖలు చేయడం వల్ల కలిగే ప్రభావాలు, పాత పన్ను విధానం మరియు కొత్త పన్ను విధానాల ఫీచర్లు, రిటర్న్ ఈవెరిఫికేషన్, పోర్టల్ వినియోగం, తప్పుడు రీఫండ్ క్లెయిమ్‌ల పరిణామాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్లు రామ్మోహన్ రావు, పి. పూర్ణచంద్రరావు, మోహన్, లెమన్ అసోసియేషన్‌కు చెందిన సిద్ధా రెడ్డి గౌర్ బిల్లు పెంచలయ్యతో పాటు వాణిజ్య సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓజి సినిమా అభిమానుల కోలాహలం

గూడూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు,గూడూరు నియోజకవర్గ పిఒసి కె.మోహన్‌ల ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ నటించిన ఓజి సినిమా విడుదల సందర్భంగా గురువారం ఉదయం గూడూరు స్థానిక కె3కె సంఘం సినిమా హాల్ వద్ద కేక్ కటింగ్ అభిమానుల మధ్య ఆనందోత్సవాల నడుమ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మోహన్ మాట్లాడుతూ ఓజి సినిమా మొదలైన దగ్గర నుండి చివరి వరకు పవన్ కళ్యాణ్ మాస్ స్క్రీన్ ప్రెజెన్స్ మైండ్‌బ్లోయింగ్‌గా ఉంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు,అభిమానులు వసంత్, సాయి, శ్రీను, లతీఫ్, విజయ్, నాగార్జున, మనోజ్, మధు, సాయి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొర్రపాటి జన్మదిన వేడుకలు



గూడూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: రెండో పట్టణ పరిధిలోని బీసీ కాలనీ నందు తిరుపతి రవాణా శాఖాధికారి కొర్రపాటి మురళి మోహన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు, శివ మాట్లాడుతూ గూడూరు ఆర్టీవోగా ప్రజలకు మెరుగైన సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మురళి వీర అభిమాని శివామ్మోహన్ స్థానికులు, చిన్నారులు, పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యూలో ఐకేఎస్ కేంద్రం ప్రారంభం

తిరుపతి విద్య, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: ప్రపంచానికి జ్ఞానాన్ని అందించే కేంద్రంగా ఇండియన్ నాలెడ్జ్ సెంటర్ (ఐకేఎస్) ప్రారంభించడం శుభపరిణా మమని ఎన్ఎస్ యూ ఛాన్సలర్ ప్రొఫెసర్ నీదామంగళం గోపాలస్వామి పేర్కొన్నారు. జాతీయ సంస్కృత వర్సిటీలో ఆయన అతిథులు, వర్సిటీ అధికారులతో కలసి ఐకేఎస్ కేంద్రాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి జ్ఞాన, విజ్ఞాన,వైజ్ఞానికి అంశాలను అందించ డమే ఐకేఎస్ లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. విదేశీయులకు సైతం వర్సిటీ లోని ఐకేఎస్ కేంద్రం జ్ఞానానికి గమ్య స్థానం కావాలని ఆకాంక్షించారు. అనంతరం బ్రహ్మశ్రీ సహస్రావధాని,పద్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ మాట్లాడుతూ భారతీయ జ్ఞానపరంపరలో విశిష్ట పర్వం అవధానమని, అవధాన కళ విద్యార్థుల్లో స్మృతి శక్తిని, ప్రతిభాశక్తిని వర్ధింపచేస్తుందని చెప్పారు. వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ వెంకటనారాయణరావు, న్యూఢిల్లీ జాతీయ కోఆర్డినేటర్ గంటి సూర్యనారాయణ మూర్తి,డీన్లు రజనీకాంత్,దక్షిణమూర్తి శర్మ, ప్రొఫెసర్ శివ రామభట్,పీఆర్ఓ ప్రొఫెసర్ రమేష్ బాబు,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నశేషవాహనం ముందు...18 కళాబృందాలు



ప్రభాతవార్త ప్రతినిధి-తిరుమల: కలియుగవైకుంఠం ఏడుకొండలపై వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం చిన్నశేషవాహనసేవ ముందు 18 కళాబృందాలు 430మంది కళాకారులు కళ్లకుకట్టినట్లు విన్యాసాలను ప్రదర్శించారు. మాఢవీధుల్లో భక్తులను అబ్బురపరిచారు. ఆంధ్రప్రదేశ్‌తోబాటు తెలంగాణ, కర్నాటక, కేరళ, త్రిపుర, అస్సాం, తమిళనాడు, పశ్చిమబెంగాల్, పాండిచ్చేరి,మహారాష్ట్రల నుండి విచ్చేసిన వివిధ కళాబృందాలు వీక్షకులను భక్త్యావేశాన్ని కలిగించాయి. విశాఖపట్నంకు చెందిన సునీత బృందం ప్రదర్శించిన గోవిందగానం కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని చాటింది. తెలంగాణకు చెందిన గౌరవిరెడ్డి ప్రదర్శించిన కుంభమయూర నృత్యం నెమళ్ళు సంచరించినట్లుగా కనిపించింది. మహారాష్ట్రకు చెందిన తరుణ్‌బృందం జానపదనృత్యం మెరుపు వేగంతో ఔరా అనిపించాయి. తిరుమలకు చెందిన శ్రీనివాసులు బృందం కోలాటనృత్యాలతో భక్తులను తన్మయపరిచారు.

## హామీల అమల్లో కూటమి ప్రభుత్వం వైఫల్యం : రోజా

విజయపురం, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమల్లో వైఫల్యం చెందిందని మాజీ మంత్రి రోజా ధ్వజమెత్తారు. విజయపురం మండల ఎంపీపీగా కొత్తగా నియమితులైన మంజు బాలాజీ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఎంపీపీగా బాధ్యతలు తీసుకున్న మంజు బాలాజీని మాజీ మంత్రి శాలువలతో సత్కరించి అభినందనలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల వైసీపీనాయకులు, ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో నారా బ్రాహ్మణి పూజలు



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి గురువారం నారాబ్రాహ్మణి తన తనయుడు నారాదేవాన్ష్‌తో వచ్చారు. వారు ఇక్కడ నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఆమె రాకతో తెలుగుదేశం మహిళా నాయకులు ఘనస్వాగతం పలికారు. శాసన సభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి, మాతృమూర్తి బొజ్జల బృందమ్మలు స్వాగతం ఏర్పాట్లు చేసారు. ఆమెకు ఆలయ పరిపాలనా భవనం వద్ద ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తి పట్టణానికే తలమానికంగా ఉన్న కలంకారి కళాఖండానికి సంబంధించి బ్రాహ్మణికి వివరించారు. దేశం మహిళలు పట్టణ అధ్యక్షులు సుమతి,మాజీ కౌన్సిలర్ బి.రేణుకమ్మ, అనిత,మల్లీశ్వరమ్మలు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న బొమ్మల కొలువులు

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో బ్రాహ్మణ కుటుంబాలు ఏర్పాటు చేస్తున్న బొమ్మల కొలువులు ఆకట్టుకుంటున్నాయి. గతంలో ఆలయ ప్రధానార్చకులు బాబూ గురుకుల్ సతీమణి ఆఖిలాండేశ్వరి బొమ్మల కొలువు ఏర్పాటు చేసేవారు. అయితే ఈ ఏడాది పానగల్‌లో ఆలయార్చకులు కమల్‌కుమార్, సతీష్ కుమార్‌ల సతీమణులు అద్భుతమైన బొమ్మల కొలువును ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ప్రతి రోజూ సాయంత్రం పానగల్,బిపి అగ్రహారం, రెవెన్యూ కాలనీ, శ్రీరామనగర్ కాలనీలోని మహిళలు హాజరై పూజలు జరుపుతున్నారు. కాగా తేరువీధిలోని ఆలయ అర్చకులు రవి సతీమణి సుమతి ఏర్పాటు చేసిన బొమ్మల కొలువుకు విశేష స్పందన వచ్చింది.



## రైతులను మోసం చేసిన కూటమి సర్కార్ : దువ్వూరు



కోట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: కూటమి పాలన 15 నెలల్లో అట్టర్‌ఫ్లాప్ అయిందని వైసీపీ సీనియర్ నేత, పుచ్చలపల్లి జలసంఘం మాజీ అధ్యక్షులు దువ్వూరు వెంకటరమణారెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన దొరువుకట్టలో విలేఖరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వలన రాష్ట్రంలో రైతులు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఏ పంటకూ గిట్టుబాటు ధరలు దక్కని దుస్థితిని ప్రస్తావిస్తూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోని ఈ ప్రభుత్వం ఉన్నా లేనట్టే అని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో పుట్టి ధాన్యం రూ.24 వేలు పలికితే.. నేడు అదే ధాన్యం పుట్టి రూ.17 వేలు పలుకుతుందన్నారు. ఈ దుస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. అప్పు చేసి కష్టపడి రైతులు రాత్రనక పగలనక శ్రమించి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందన్నారు.

## శ్రీ కన్యకా పరమేశ్వరికి అన్నపూర్ణ అలంకారం



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మణ్ణికి గురువారం శ్రీ అన్నపూర్ణ అలంకారం చేశారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో శ్రీ డ్యాన్స్ అకాడమి ఆర్కెస్ట్రా వారిచే నృత్య ప్రదర్శన నిర్వహించారు. ప్రసాదాల ఉభయ కర్తలుగా అయితా సుధాకర్‌రావు, అయితా లక్ష్మీపతి దంపతులు,మాలేపాటి నాగేశ్వరరావు దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఉత్సవ మూర్తికి పుష్పాలంకరణను ప్రత్యేకంగా చేశారు. ఓలేటి బాలసత్యనారాయణ, నాగలక్ష్మీకుమారి, సాయిశరత్, జాహ్నవి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. అమ్మణ్ణిని పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

## కలెక్టర్ గారూ.. కర్లపూడిలో సిలికామైన్ లీజు రద్దు చేయండి

**- సిద్దవరం సొసైటీ మాజీ చైర్మన్ సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి**



కోట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: మండలంలోని కర్లపూడి గ్రామంలో 104 సర్వే నంబర్‌లో 80 ఎకరాల్లో సిలికా మైన్ ఏర్పాటు చేసి గనులను తవ్వేందుకు ఏర్పాటు చేస్తున్నారని ఆ గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఆ మేరకు గ్రామస్థులు గురువారం సర్పంచ్ రాజ్యలక్ష్మిని, సిద్దవరం సొసైటీ మాజీ చైర్మన్ సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. సిలికా తవ్వకాలకు రోడ్డు నిర్మాణం కూడా చేపడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సన్నారెడ్డి చెంచురాఘవరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ తీర్మానం లేకుండా అక్రమంగా సిలికా మైన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని కర్లపూడిలో ఏర్పాటు చేస్తున్న సిలికా మైన్‌కు లీజును రద్దు చేయాలని ఆయన కోరారు. అక్రమ మైనింగ్ వలన చెరువులో నీరు ఎండిపోయి భూగర్భజలాలు అడుగంటి పోతాయని చెప్పారు. భవిష్యత్‌లు సాగు, తాగునీటికి ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఇదే విషయమై తహశీల్దార్ జయజయరావును 'ప్రభాతవార్త' వివరణ కోరగా రోడ్డు నిర్మాణం విషయమై మైనింగ్‌శాఖ ఏడీ దృష్టికి తీసుకెళతామన్నారు.

## ఘనంగా దీనదయాళ్ ఉపాధ్యాయ్ జయంతి



సూళ్లూరుపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. పరసా రత్నం కాలనీ బూత్ అధ్యక్షుడు గన్నవరం మునిరత్నం ఆధ్వర్యంలో దీనదయాళ్ ఉపాధ్యాయ చిత్ర పటానికి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ బిజెపి జిల్లా కార్యదర్శి విజయమ్మ, బిజెపి నాయకులు పిచ్చుక సూరిబాబు, నూతలపాటి శ్రీనివాసులు, ఇంగిలాల సాగర్, తుర్లపాటి శ్రీనివాసులు,శివకుమార్, వాసుకుమార్ గౌడ్, రాంబాబులు పాల్గొన్నారు.

## డ్రం సిడర్ ద్వారా సాగు ఖర్చు తగ్గించుకోవచ్చు

వెంకటగిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: వరి సాగులో రైతులు డ్రం సిడర్ వినియోగిస్తే ఖర్చు తగ్గించుకోవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజీవన తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రంలో డ్రమ్స్ లీడర్ వినియోగంపై మహిళా రైతులకు శిక్షణ ఇచ్చారు. ప్రస్తుత తరుణంలో వరి సాగులో ఖర్చు తగ్గించుకోవడానికి ఉన్న పద్ధతులో డ్రమ్ సీడర్ వరి సాగు ముఖ్యమైనది అని తెలిపారు. దీని ద్వారా నాట్లు వేసే ఖర్చు, విత్తన ఖర్చు తగ్గడంతో పాటు సారి అయిన మొక్కల సాంద్రత పాటిస్తూ త్వరగా పంట కొత చేసుకోవచ్చు అని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో శాస్రవేత్తలు విజయ శ్రీ, నాగార్జున రెడ్డి, తిరుపాల్, టి.వి.యస్ సంస్థ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## జేఈవో తండ్రికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



వెంకటగిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా, మాచెర్ల నియోజకవర్గం, బెల్లంకొండవారిపాలెం నందు తిరుమల తిరుపతి దేవస్థాన అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి తండ్రి స్వర్గస్తులైనందున వారి పార్థివదేహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నివాళులర్పించారు. వెంకయ్య చౌదరిని పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే రామకృష్ణ సతీమణి కురుగొండ్ల సింధు సంతాపం తెలిపారు.

## దీన దయాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

వెంకటగిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు పండిట్ దీనదాయాలు అడుగుజాడల్లో అందరూ నడవాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. వెంకటగిరిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని ఆర్థికంగా మూడో స్థానంలోకి తీసుకొచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పాల కృష్ణమూర్తి, నాయకులు చెంజి తిరుపాల్రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 13 గంటల పని ఆలోచనను విరమించుకోవాలి

వెంకటగిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త : కార్మికులకు 13 గంటలు పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరుజాన్ తెలిపారు. 13 గంటల పని రాష్ట్ర ప్రభుత్వం దినాన్ని ఉపసంహరించుకోవాలని వెంకటగిరి మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా చేశారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్, కందప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమాజమే లక్ష్యం



వాకాడు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: ఆరోగ్య సమాజమే లక్ష్యంతో దేశ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వస్తి నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని వాకాడు మండల పరిధిలోని కొండా పురం పంచాయితీలో టిడిపి సీనియర్ నాయకుడు టి మోహన్ నాయుడు ప్రారంభించారు. వైద్యాధికారిని హేమ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాన్ని చేకూర్చాలనే ఉద్దేశంతో ప్రధాన మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పిలు, ఏ.ఎన్.మ్‌లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## 8 గంటల పని విధానాన్నే కొనసాగించాలి : ఏఐటియుసి




గూడూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త : ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్నే కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. గురువారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద ఏఐటియుసి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక చట్ట సవరణ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్‌లో నిర్ణయం చేయడం అన్యాయమని తెలిపారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సునీల్, బిల్డింగ్ వర్కర్స్‌నాయకులు మీరాబాయ్, శ్రీనివాసులు, మోహన్‌లు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం : కమిషనం



గూడూరు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త : ప్రజలు మన ఇంటిని మాత్రమే కాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్య సమస్యలు రావని విష జ్వరాలు రాకుండా మంచి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు సూచించారు. స్వచ్ఛత హీ కార్యక్రమంలో భాగంగా అపార్ట్మెంట్‌ల వద్ద పార్కులను కమిషనర్, సిబ్బంది శుభ్రపరిచారు. పట్టణ సమీపంలోని గి/దీదీవీ అపార్ట్మెంట్‌ల వద్ద స్వచ్ఛత హీ కార్యక్రమంలో భాగంగా పార్కులను కమిషనర్, సిబ్బంది శుభ్రపరిచారు. కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు పరిశుభ్రతపై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగా పార్కులను శుభ్రం చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు...పులివర్తి సుధారెడ్డి



**-అంబులెన్స్‌కు మరమ్మతులు, నిర్వహణ : పులివర్తి సుధారెడ్డి**

చంద్రగిరి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంఎల్ఏ సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో గురువారం ఆమె ముఖ్య అతిధిగా విచ్చేసి మహిళల కోసం మెగా మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య సంరక్షణ కొరకు ఆకు కూరలు, కాయగూరలు, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు ఆలోచనా విధానాలను మార్చుకుంటూ అభివృద్ధి వైపు పయనించాలన్నారు. ఈ వైద్యశిబిరంలో సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ, డాక్టర్ మురళిమోహన్, డాక్టర్ మానస గంగ్, డాక్టర్ కవిత, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ కీర్తి, డాక్టర్ హిమబింధు, డాక్టర్ పవన్, డాక్టర్ రవీంద్రనాథ్ ఠాగూర్, డాక్టర్ జీనత్ ఫర్హానా, డాక్టర్ హేమంత్, డాక్టర్ ఛూష్మా మహిళలకు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ గౌస్‌భాషా, టిడిపి పట్టణ అధ్యక్షుడు సక్కుర్ ధనంజయరెడ్డి, మాజీ జడ్పీటిసి అమ్ములునాగరాజ, ఐసిడిఎస్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గత ఏడాదిగా మూలన పడివున్న అంబులెన్స్‌కు ఎంఎల్ఏ సతీమణి పులివర్తి సుధారెడ్డి మోక్షం కల్పించారు. గత ప్రభుత్వ పాలనలో రాజ్యసభ సభ్యుడు ద్వారా లభించిన అంబులెన్స్ సరైన నిర్వహణ లేకపోవడంతో మూలనపడింది. మెగా మెడికల్ క్యాంప్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆమె అంబులెన్స్‌ను గమనించి ఆరా తీశారు. దీంతో సూపరిండెంట్ ద్వారా వివరాలు తెలుసుకున్న ఆమె అంబులెన్స్‌ను మరమ్మతుల కోసం మెకానిక్ గ్యారేజీకి పంపమన్నారు. ఇందుకు కాగల ఖర్చును, అంబులెన్స్ నిర్వహణకు, డ్రైవర్‌కు ఖర్చులను తాను భరిస్తానని మహిళలు, వైద్య సిబ్బంది హర్షధ్వానాల నడుమ ప్రకటించారు.

## పుణ్యక్షేత్రంలో...అలంకారాలతో కళ కళ




శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కనకాచలంపై వెలసిన దుర్గమ్మ అమ్మవారికి కుష్మాండ దేవి అలంకారాన్ని పూజారి తులసీ ప్రత్యేకంగా నిర్వహించారు. ఇక్కడకు వచ్చే భక్తులకు సదుపాయాల కల్పనకు చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్యతో పాటు ఉద్యోగి ఈశ్వరయ్యను నియమించారు. పట్టణంలోని బజారువీధిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి మన్నార్‌గుడి రాజగోపాల్‌స్వామి అలంకారాన్ని నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాల యానికి అనుబంధమైన ఏడుగంగమ్మల ఆలయంలో వెలసిన అమ్మవారికి చంద్రఘంటా దేవి అలంకారం జరిపారు. పానగల్‌లోని పొన్నాలమ్మకు గౌరీదేవి అలంకారం,బిపి అగ్రహారం లోని పెద్దగంగమ్మకు గౌరీ దేవి అలంకారం,ముత్యాలమ్మకు అన్నపూర్ణాదేవి అలంకారం జరిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి కుష్మాండ దేవి ఆలంకారం జరిపారు. కనకాచలంపై వెలసిన దుర్గమ్మకు అన్నపూర్ణాదేవి అలంకారాలు జరిపారు. ఉభయదారులు మణి సిల్క్ ప్యాలెస్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా హరినాథ్‌రెడ్డి

తిరుపతి రవాణా, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ కౌన్సిల్ సభ్యులుగా చిత్తూరు జిల్లాకు చెందిన పి.హరినాథ్‌రెడ్డి ఎంపికయ్యారు. సిపిఐ 25వ జాతీయ మహాసభలు చండీగఢ్‌లో ఈనెల 21వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరిగాయి. మహాసభలు చివరి రోజైన గురువారం జాతీయ కౌన్సిల్ నూతనంగా ఎన్నికైంది. జాతీయ కౌన్సిల్‌కు ఆంధ్రప్రదేశ్ నుంచి ఏడుగురు ఎంపిక అయ్యారు. అందులో చిత్తూరు జిల్లా సంబంధించి సీనియర్ నాయకుడైన హరినాథ్‌రెడ్డికి చోటు లభించింది. చిత్తూరు జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో జిల్లా కార్యదర్శిగా పనిచేసిన డాక్టర్ కే నారాయణ తర్వాత రాష్ట్ర కార్యదర్శిగా సేవలందించారు. అనంతరం జాతీయ కార్యదర్శిగా సేవలందిస్తున్నారు.

## శ్రీకాళహస్తిలో స్వచ్ఛత హీ సేవా



శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధిలో గురువారం ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు 'ఏక్ దిన్ ఏక్ గంట,ఏక్ సాత్, స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్ సారధ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా శ్రీకాళహస్తి శాసన సభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి తెలుగుదేశం నాయకులు హాజరయ్యారు. ఉదయం పట్టణంలోని బిక్షాల గాలిగోపురం వద్ద నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. రిషితారెడ్డి మాట్లాడుతూ స్వర్ణముఖి నది ప్రక్షాళన, నది పూర్వ వైభవానికి కృషి చేస్తామన్నారు.కార్యక్రమాల్లో కమిషనర్ భవాని ప్రసాద్,మేనేజర్ విజయభాస్కర్,డిఇఇ సంజీవ్‌కుమార్,ఎఇఇ శ్రీలత,ఆర్ ఓ చంద్రకాంత్, ఆర్ఐలు బాలచంద్ర,సురేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు మోతీలాల్, తిరుమలరావు, టిపిఓ శారద,తెలుగుదేశం నాయకులు విజయ కుమార్ నాయుడు, కాసరం రమేష్, సుబ్బయ్య, మహిళా నాయకులు బి.రేణుకాదేవి, మల్లీశ్వరి, అనిత, సుమతి,సాకీర్ అలి, ఢిల్లిబాబు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ పారిశుధ్య సిబ్బందిలు పాల్గొన్నారు.

## అయోధ్య రామ మందిర...నమూనా ఆలయం ప్రారంభం



తిరుపతి విద్య, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: తిరుపతి డిబిఆర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌లో అయోధ్య రామ మందిర నమూనా ఆలయాన్ని ప్రారంభించారు.ఈ ప్రారంభోత్స వానికి ముఖ్య అతిథులుగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివా సులు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డిలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కళాకారులు నెల రోజులపాటు శ్రమించి అయోధ్యలో నిర్మించిన రామ మందిరం నమూనా ఆలయాన్ని తిరుపతిలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాహకుడు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఒక్కో విభిన్న ఆలోచనలతో తిరుపతి ప్రజలను ఆకర్షించేందుకు ముందుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దొడ్డా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.